# అన్వేషణ

-కె.వి.ప్రసాద్

సునందకు తన జీవితం మీద వెగటు పుట్టింది. ఇన్ని సంవత్సరాల జీవితంలో తను ఏం సాధించిందీ అర్థం కావడంలేదు. పరుగుల జీవితం, వత్తిళ్ల జీవితం, మనశ్శాంతిలేని జీవితం. చిన్నప్పటి ఆశలూ, ఆనందాలూ గుర్తుకొచ్చాయి. సరస్వతీదేవి కటాక్షం కలిగితే జీవితం ఆనందమయం అవుతుందని చెబుతారు. కానీ సునంద జీవితం నందనవనంగా మాత్రంలేదు. ఆ తల్లి దయవలన చదువు బాగా అబ్బింది. క్యాంపస్ సెలక్షన్ వచ్చింది. ఓ మంచి కంపెనీలో సాఫ్ట్‌వేర్ ఇంజనీర్‌గా ఉద్యోగం వచ్చింది. పాతికవేలు సంపాదిస్తున్నది.

ఫ్రెండ్స్‌తో కలసి ఓ పోర్షన్‌లో వుంటూ ఉదయం సిటీబస్‌లో కంపెనీ ఆఫీసుకుపోయి రాత్రి ఎనిమిది తొమ్మిదిదాకా పనిచేసి ఏ రాత్రి పదికో పదకొండుకో ఇల్లు చేరుకుంటుంది. ఆదివారం రెస్టు పేరుకేగానీ ఒక్కోసారి ఆఫీసుకు పోవలసి వస్తుంది.

అందరి దృష్టిలో ఆమె అదృష్టవంతురాలు. పాతిక నిండకుండానే పాతిక వేలు సంపాదిస్తున్నది. కానీ చేసే కష్టం ఎవరికీ అర్థంకాదు. ఒళ్ళు హూనం అయిపోతున్నది. ఆఫీసు నుంచి తిరిగివచ్చిన తరువాత చిన్నమెత్తు పనికికూడా పనికి రాకుండా పోతున్నది.

పరుగు... ఒకటే పరుగు. నిద్ర లేచినప్పటి నుంచి లేడికి లేచిందే పరుగులాగా క్షణం తీరిక లేకుండా ఇంటి పనులు పూర్తి చేసుకుని ఉరుకుల పరుగులతో బస్టాపుకొచ్చి బస్సెక్కి వెళ్లాలి. మధ్యలో ట్రాఫిక్ జామ్‌లు. ఒక్కోసారి మూడు గంటలు కూడా ట్రాఫిక్‌లో ఇరుక్కుపోయిన సందర్భాలున్నాయి. నెలకోసారి కష్టపడి కర్నూలుకు వస్తుంది తల్లిదండ్రుల్ని చూడడానికి.

"ఒసే! నిన్నొక అయ్య చేతిలో పెడితే మా బరువు బాధ్యతలు తగ్గుతాయి" తల్లి అరుంధతి గునుస్తూ వుంటుంది.

"ఈ ఫోటోల్లో నీకు నచ్చిన వరుడ్ని ఎన్నుకుంటే ఒక పని అయిపోతుంది" తండ్రి కృష్ణారావు కూడా చెబుతూ ఉంటాడు.

కానీ సునందకు అప్పుడే పెళ్లి చేసుకోవాలని పించడంలేదు. సంసారం బాధ్యత. పెళ్లి అయితే వద్దన్నా పిల్లలు పుట్టుకొస్తారు. వారి ఆలనా పాలనా, చదువుసంధ్యలు... ఇంకా బిజీ!

అస్సలు జీవితం ఏమిటి? నిరంతరం దేని కోసమో ఆరాటపడడం, ఎడతెరిపి లేకుండా పనులలో నిమగ్నం కావడం... ఇదేనా జీవితం?

జీవితంలో సుఖం ఉందా? నిజమైన సుఖం బాల్యంలో వుందని బామ్మ అంటూ ఉండేది. అది ఆమె అనుభవం కావచ్చు. యవ్వనంలో సంసార బాధ్యతలు, మొగుడి సతాయింపు, అత్తగారి ఆరళ్లు, పెద్దయిన తరువాత పిల్లల భవిష్యత్తులు, ఆపైన కోడళ్లతో వేధింపులు, తనవాళ్లు అనుకున్న వాళ్లు అనుబంధాల్ని తెంచుకుని దూరంగా పారిపోవడం, వయసు ఉడిగిన తరువాత సహకరించని దేహం, వ్యాధుల రొంపిలో చిక్కుకుని మంచానికి అతుక్కుపోవడం... ఇదీ బామ్మ అనుభవం. అందుకే తన బాల్యం మధురమైందని సూత్రీకరించింది. కానీ సునందకు మటుకు యవ్వనం బాగుందనిపిస్తుంది.

ఎంతోమంది మొగాళ్లు తనను కాంక్షతో చూడడం, ఎంతోమంది కుర్రకారు తనవంక ఆరాధనగా చూడడం, ఎంతోమంది స్త్రీలు తనంటే అసూయపడడం, తోటి విద్యార్థినీ విద్యార్థులు, లెక్చరర్లు తనను ప్రత్యేకంగా గౌరవించడం, తన పర్సనాలిటీ, అందం, తెలివితేటలు సొసైటీలో తనకొక గుర్తింపును తెచ్చాయి. అందుకే ఆమెకు యవ్వనం మధురం, ఆపాత మధురం.

కానీ తల్లిదండ్రులు పెళ్లి చేసుకొమ్మని గోల పెట్టడం అంతగా రుచించడంలేదు. పెళ్లిలో ఏముంద్రి థ్రిల్? ఒకడికి భార్య అయిపోతే తన భవిష్యత్తు అంతటితో ముగిసిపోతుంది. ఇంక తనను పట్టించుకునే వాళ్లుండరు. ఇప్పుడో? ఎందరో అందని ద్రాక్షపళ్లకోసం ప్రయత్నించి విసిగిపోతున్నారు.

జాకబ్ అయితే తనంటే పిచ్చివాడైపోయాడు కూడా.

"సునందీ! ప్లీజ్. నన్ను అనుగ్రహించు. నీకోసం నేను నా వాళ్లను వదిలేస్తాను" ఆరాధనగా చెప్పాడు.

"కానీ నీ మతం వేరు, కులం వేరు. మనకు ఎలా కుదురుతుంది?"

"ఈ కులాలు, మతాలు మనం కల్పించుకున్నవి. మట్టిలో కల్సిపోయేటప్పుడు అందరూ భూమికి సమానమేగా? ఆ ప్రభువు దయ ఉండాలేగానీ మన సంసారానికి ఇవేవీ అడ్డురావు" చెప్పాడు.

"నిజమేగానీ మీ ఆచారాలు, మా ఆచారాలు కలవవు. మీరు చర్చికి వెళతారు. మేం గుడికి వెళ్తాం. మీరు నాన్‌వెజ్ తీసుకుంటారు. నేను వెజిటేరియన్ను. మీ సాంప్రదాయం వేరు, మాది వేరు. దయచేసి నన్ను మర్చిపొండి" నవ్వుతూ చెప్పింది సునంద.

"అంతేకంటే ఆత్మహత్య చేసుకొమ్మంటే ఈజీగా చేసుకుంటాను'' కళ్ల వెంట నీళ్లు తిరుగుతుంటే చెప్పాడు జాకబ్.

"అబ్బా... ఓ పని చేయి. ఒక సంవత్సరం నాన్‌వెజ్ ముట్టుకోకుండా ఉండి చర్చికి అస్సలు పోకుండా ఉండి, అప్పుడు నన్ను కలుసుకో'' చెప్పింది అందాల రాక్షసి సునంద.

"నువ్వు నన్ను ఖచ్చితంగా చేసుకుంటానంటే ఆ పని చేస్తాను''


"అలా అని చెప్పడం కష్టం. అలవాట్లు తొందరగా చావవు కాబట్టి నీలో పరివర్తన చూసిన తరువాత నాలో పరివర్తన రావచ్చేమో! ట్రై యువర్ లక్'' చెప్పింది సునంద.

జాకబ్ బాగా వున్నవాడు. మంచి జాబ్‌లో వున్నాడు. ఆరడుగుల అందగాడు. పొలైట్‌గా ఉంటాడు. ఆకర్షణీయంగా ఉంటాడు. ఆడపిల్లల పాలిట గ్రీకువీరుడు. అందుకని సునంద వెంటనే నో అని చెప్పలేకపోయింది. ఆమెది చిత్రమైన సైకాలజీ.

అలాగే రఫీ కూడా ఆమె ప్రేమ వలలో సాలీడులాగా కొట్టుకుంటున్నాడు.

"మేరీ ప్యారీ సునంద! ఐ లవ్ యూ'' అంటూ ఆమె చుట్టూ తిరిగాడు. రఫీ బొద్దుగా, ముద్దుగా, కొంచెం పొట్టిగా ఉంటాడు.

"రఫీ! నువ్వు నా ఫ్రెండువని మాట్లాడుతున్నాను. నాలుగు మాటలు మాట్లాడేసరికి ప్రేమ అంటూ వెంటపడితే ఎలా? నాకా ఉద్దేశ్యంలేదు'' చెప్పింది సునంద అందంగా నవ్వుతూ.



రఫీ కూడా బాగా ఆస్తిపరుడు. బాగా చదువుకున్నవాడు. వ్యాపారాలు చేస్తున్నవాడు.

"అరే మా మతం వేరు, మీ మతం వేరు. కైసా హోతా?" అన్నాను.

"యిస్‌మే క్యాహై? బదల్‌కరో. మా మతంలో చేరిపో" అని సలహా ఇచ్చాడు.

"మీ మతంలోకి నేనెందుకు మారాలి? నువ్వే నా మతంలోకి రా" అంది అతన్ని ఏడిపిస్తూ.

"బహుత్ ముష్కిల్ హోజాతా! మీ మతంలోకి వస్తేనాకు ఏ క్యాస్టు ఇస్తారు. నేను ముస్లింను. నువ్వు బాపనదానివి. నాదీ కులం ఏది?" బిత్తర పోతూ అడిగాడు అడిగాడు.


"నీది కులం బాపనకులం అవుతుంది."

"కైసా?"

"నేను బాపనమ్మను కదా, అందుకని"

## ఉసిరిక ఔషధ గుణాలు

ఆగ్నేయాసియాకు చెందిన ఉసిరిక ఔషధ గుణాల గురించి ఆయుర్వేదంలో అధికంగా ప్రస్తావించబడింది. దండకారణ్యం పంచవటి ప్రాంతంలో శ్రీరాముడు తమ పర్ణశాల ముందు నాటిన ఐదు మొక్కలలో ఉసిరిక ఒకటి అని రామాయణం చెబుతుంది. సంస్కృతంలో దీనిని ఆమ్ల వృక్షం అని అంటారు. ఉసిరిక చెట్లు చిన్నచిన్న ఆకులతో దట్టంగా ఉంటాయి. కాయ పచ్చగానూ, పండినప్పుడు పసుపు పచ్చరంగుతోనూ గట్టిగా నిగనిగలాడుతూ ఉంటుంది. పండు పుల్లగా వుంటుంది. దీనిలో 'సి' విటమిన్ పుష్కలంగా ఉంది.



అనేక వ్యాధులకు ఆయుర్వేదం ఉసిరికను ఔషధంగా సూచిస్తుంది. ఉసిరిక శరీరానికి చలువ చేస్తుంది. దీనిని ఆకలి పుట్టించడానికి, వాంతులను అరికట్టడానికి ఉపయోగిస్తారు. బలవర్ధకంగానూ దీనిని వాడతారు. దీనిని సక్రమంగా తీసుకోవడం ద్వారా మధుమేహం, సాధారణ జలుబు, దగ్గు, ఉబ్బసం మొదలైన రుగ్మతలను నయం చేయవచ్చునని ఆయుర్వేద వైద్యులు చెబుతారు.

-కె.శంకరరావు

"కానీ మీ మతంలోకి మారడానికి మీ మత పెద్దలు అంగీకరించరు కదా. మా మతంలో అంగీకరిస్తారు" చెప్పాడు రఫీ విరహగీతం పాడుతూ.

"అది నేను చూసుకుంటాను. మరి నాన్‌వెజ్ ముట్టకూడదు. గుడ్డుకు కూడా ఫుల్‌స్టాప్ పెట్టాలి. మంజూర్" అడిగింది.

రఫీ తల అడ్డంగా ఊపాడు.

"జరా సోచ్ కర్నాహై" అని చెప్పి రఫీ గాయబ్ అయిపోయాడు. అతడు రాడు అని ఆమె నమ్మకం.

వీరుకాక అన్య కులస్థులు కూడా ఆమె వెంటపడ్డారు. కొందర్ని చెప్పుతో వార్నింగ్ ఇచ్చింది. కొందరికి నోటితో హెచ్చరించింది.

బాగా అందగాడైన జనార్దన్‌ని మటుకు కొంచెం దూరం పెట్టింది.

"చూడు జనార్దన్! నాకు పెళ్లి కావాల్సిన చెల్లెళ్లున్నారు, తమ్ముళ్లున్నారు. నేను నా స్వార్థం చూసుకుని కులం తక్కువవాడితో లేచిపోయాననుకో వాళ్లకు ఇంక పెళ్లిళ్లు కావు."

"ఐసీ! వాళ్లకు పెళ్లిళ్లు కాకపోతే మనకేంటి నష్టం? మన ఇష్టప్రకారం మనం పెళ్లి చేసుకుంటాంగా" అర్థంకాక అడిగాడు జనార్దన్.

"నా గురించి ఎవరూ ఏడవకూడదు. అక్కడ ఇలా చేయడంవల్లనే మా జీవితాలు దెబ్బ తిన్నాయని రోజుకొక్కమారు వాళ్లు నన్ను తిట్టుకోవడం నాకిష్టంలేదు. అందుకే జస్ట్ ఓ ఐదేళ్లు నువ్వు కనుక ఆగితే మనం పెళ్లి గురించి ఆలోచిద్దాం" తియ్యగా చెప్పింది.

"ఐదేళ్లు... నేను ఈలోపు ముసలివాణ్ని అయిపోతాను. నీకోసం ఉంటానుగానీ ఒక్క షరతుమీద ఆగుతాను. ఈలోగా మనం సహజీవనం చేద్దాం."

"అంటే నాకర్థంకాలేదు."

"జస్ట్ మనం రూమ్మేట్లుగా ఉందాం. పెళ్లి చేసుకోం అంతే" చెప్పాడు.

"యూమీన్... పెళ్లికాని ఆడ మొగ ఒకే ఇంట్లో ఉండడమా? ఉప్పు కారం తింటున్నాం. తప్పు చేయమా?" బిత్తరపోయి అడిగింది.

"అరే... దాన్ని తప్పు అనరు. ఎంజాయ్‌మెంట్ అంటారు. లైఫ్ ఎంజాయ్‌మెంట్. నీకిష్టం లేకపోతే కొన్నాళ్ల తరువాత పెట్టేబేడా సర్దుకుని వెళ్లిపోవచ్చు. ఈలోగా మనం స్వర్గంలోకి పోయి రావచ్చు" జనార్దన్ చెప్పాడు.

"సారీ! నాకలాంటివి అసలు ఇష్టముండదు. నేను మా లేడీసు హాస్టల్‌లోనే వుంటాను. నాకోసం నువ్వు వెయిట్ చేయగలిగితే చెయ్యి. దట్సాల్" కరాఖండితంగా చెప్పేసింది.

"ఓ! ఐదేళ్ల నిండు యవ్వనాన్ని అడవిపాలు చెయ్యాలా?" వాపోయాడు.

"మరి అదే. నామీద ప్రేమ వుంటే వుంటావు"

"నేనైతే ఉండగలను. కానీ మా ఇంటివాళ్లు ఉండనివ్వరు. నా పెళ్లి కాకుండా నా వెనకాలవాళ్లకి కాదు. వాళ్లకోసమన్నా నేను చేసుకోవాలి. పోనీ ఒక పని చేస్తాను. అప్పటిదాకా ఒక కోతిని చేసుకుని నువ్వు ఓకే అన్న రోజున వదిలేస్తాను" చెప్పాడు జనార్దన్ త్యాగం చేస్తున్నట్లుగా.

"బాగుంది. ఈడూజోడూ. అలాగే కానివ్వు" చెప్పింది.

ఇలా యవ్వనంలో ఆమెకెన్నో మధురమైన అనుభూతులున్నాయి. తన కోసం ఎంతోమంది పడి చచ్చిపోతారన్నదే ఆమెకు కిక్ ఇచ్చే విషయం.

కాలం గడుస్తున్నది. చివరికి సునంద తల్లిదండ్రుల పోరు పడలేక చంద్రశేఖర్‌ను పెళ్లి చేసుకోవాల్సి వచ్చింది. అతనూ సాఫ్ట్‌వేరు ఇంజనీరు. కానీ కంపెనీ వేరు. కాపురం పెట్టిన వారానికే సునందకు అర్థమైపోయింది ఇద్దరూ సాఫ్ట్‌వేర్ ఇంజనీర్లు కావడం ఎంత నరకప్రాయమో! ఉదయం పోయిన దగ్గర్నుండి రాత్రి పదకొండు అయ్యేదాకా ఒకరి ముఖాలు ఒకరు చూసుకోరు. సెల్లుల్లో పలకరింపులుంటాయి. ఈ మెయిళ్ల ప్రవాహం, యస్ఎమ్ఎస్‌లు ఉంటాయి.

ఆదివారం ఒక్కరోజు హాలిడే ఎంజాయ్ చేస్తారు అరుదుగా. ఏ హోటల్‌కో పోయి భోజనం చేసి సిన్మాకుపోయి రాత్రికి ఇల్లు చేరుకుంటారు.

వర్కింగ్ డేస్‌లో ఒకర్ని ఒకరు పలకరించుకోవడం కూడా కష్టమే. ఇద్దరికీ సంపాదన వుంది. కానీ అది ఎవరికోసం, దేనికోసం సంపాదిస్తున్నారో అర్థం కాదు సునందకు. పైగా చంద్రశేఖర్‌కు కొంచెం అనుమానం కూడా వుంది.

"ఇంత అందమైనదానివి. ఆఫీసులో పదిగంటలుపైన గడుపుతావు. ఎవరి కన్నూ నీమీద పడలేదుగదా?" అని వాకబు చేస్తూ ఉంటాడు.

ఆమె మేనేజరు కలుపుగోలుగా ఉన్నాగానీ ఈమెకు ఫేవర్ చేసినాగానీ చంద్రశేఖర్‌కు అనుమానం.

క్రమంగా అతనిలో ఒకరమైన శాడిజం చోటు చేసుకుంది.

"సునందా! ఇవ్వాళ మీ బాసు బాగా చూసాడా?"

"మీ బాసు నీకేం పని చెప్పలేదుకదూ"

"వాడు నీకు పర్మిషన్ ఇచ్చాడుకదూ"

"అతనికి నువ్వంటే ఎందుకంత ఇది?"

"ఏం ఇద్దరం ఉద్యోగాలు చేయాలా? మానుకుంటే బావుంటుంది."

"నువ్వు ఇంత ఇదిగా మేకప్పు ఎందుకు చేసుకుంటావు? నిన్ను చూస్తుంటే మొగుడ్ని నాకే మతిపోతున్నది. ఇంక పరాయి మొగాడికి మతి పోదా?"

ఒక్కోప్పుడు నైట్‌డ్యూటీ చేయాల్సి వస్తుంది సునందకు. ఆమెను కంపెనీ కారు వదిలి పెడుతుంది. ఎప్పుడూ అతని సాధింపులు. నమ్మకం లేదు.

★★★

ఆ రోజు సునంద చాలా జోరుమీద వుంది. చంద్రశేఖర్ రావడం కాస్త ఆలస్యమయింది.

"హలో డియర్! నీకోసం చూసి చూసి కళ్లు కాయలు కాచిపోయాయి" అతని మీదకి వాలిపోతూ చెప్పింది.

"ఓహో... అంత ఎదురు చూస్తున్నావంటే దేనికో టెండరు పెట్టినట్టున్నావు? ఏంటి కథ?" విసుగ్గా అడిగాడు.

"ఈమధ్య మనిద్దరం లైఫ్ ఎంజాయ్ చేసి చాలాకాలమైంది కదూ? ఈ వారం మా ఆఫీసువాళ్లు పిక్నిక్ వేసారు. వెళ్దామా?"

"సారీ ఈవారం నేను ఆఫీసుకు పోవాలి. పనుంది."

"ఈ ఒక్కసారి నాకోసం ఆఫీసు వదిలిపెట్టు" అడిగింది.

"పిక్నిక్ ఇంకోసారి పోదాంలే" చెప్పాడు.

"కానీ మావాళ్లు డిజప్పాయింట్ అవుతారు నేను వెళ్లకపోతే" చెప్పింది.

"ఎవరు మీ బాసు, మీ మొగ ఫ్రెండ్సూనా? ముందే డిసైడ్ చేసుకున్నప్పుడు నా పర్మిషన్ అడగడం దేనికి?" మొహం చిట్లించాడు.

"అందరూ జంటలుగా వస్తారు. మీరు కూడా వస్తే... మనం కూడా"

"ఓ... జంటలు... ఒంటరిగా పోయినా అక్కడ జంటగా తయారవుతారుగా. నీకు జంటలేకం తక్కువ" చిరాగ్గా అన్నాడు.

"మీరొస్తే బావుంటుంది. మన జంట చూసి అందరూ ఈర్ష్యతో ఏడ్వాలి."

"ఓ అంత సీనుందా? సారీ నాకు కుదరదు" చెప్పాడు.

"ఐతే నేను పోయి రావచ్చా?" ఏమీ అనుకోరుకదా" అడిగింది.

"అరే... ఇందులో అనుకోవడానికేముంది? నేను వద్దంటే మానతావా? నాకు తెలీకుండా ఎన్ని పన్లు చేస్తున్నావో? కాలేజీ డేసులో ఎంతమందితో కనెక్షన్లు ఉన్నాయో నాకేం తెల్సు?" వ్యంగ్యంగా అన్నాడు.

"ఏంటి మీరనేది?" కోపంగా అడిగింది.


"నేనదేముంది? నీకు ఎంతమంది బాయ్‌ఫ్రెండ్స్ ఉన్నారో, ఎంతమంది నీకోసం పడి చచ్చారో ఒకసారి నువ్వే నాకు చెప్పావు."

"అవన్నీ ఫర్‌గాటన్ డేస్. ఆ రోజులు రావు. వాళ్లు కేవలం ఫ్రెండ్స్ మాత్రమే. మనం వేరు" చెప్పింది.

"చెవిలో పువ్వు పెట్టుకోలేదు నమ్మడానికి. నీ సెల్‌లో ఎన్నో మిస్సుడు కాల్సుంటాయి. ఎప్పుడూ ఎవరో ఒకరు ఫోన్ చేస్తూనే వుంటారు. కానీ నిన్ను నేనేమీ అడగడంలేదే. అందుకే ఆడదానికి స్వాతంత్ర్యం ఉండకూడదంటారు. ముఖ్యంగా ఆర్థిక స్వాతంత్ర్యం" ఎకసెక్కంగా చెప్పాడు.

"మహానుభావా! ఇంక ఆపండి. నేను ఆ పిక్నిక్‌కి పోను. మీరేమీ అనుమానపడవద్దు" ఏడుస్తూ చెప్పింది.

"హు... ఏడ్పు ఎందుకు మధ్యలో. నీ ఇష్టం నీది. నా ఇష్టం నాది. చదువుకున్న అమ్మాయిని చేసుకోవద్దంది మా అమ్మ. ఉద్యోగస్థురాలిని



## ఐశ్వర్య కాలేజీ

ఉత్తర ప్రదేశ్‌లోని బారాబంకీ అనే వూళ్లో సమాజ్‌వాది పార్టీ నేత అమర్‌సింగ్ సహకారంతో ఓ కాలేజీ నిర్మాణానికి శ్రీకారం చుట్టాడు సూపర్ స్టార్ అమితాబ్. దీనికి 'ఐశ్వర్యాబచ్చన్ గాల్స్ ఇంటర్మీడియెట్ కాలేజీ' అని పేరు పెట్టించాట్ట కూడా. ఇటీవలే కుటుంబ సమేతంగా వెళ్లి కోడలు ఐశ్వర్య చేతుల మీదుగా కాలేజీ నిర్మాణాన్ని ప్రారంభింపచేశాట్ట అమితాబ్. తన పేరు మీద కాలేజీ పెట్టడం తనకెంతో ఆనందాన్నిస్తోందని తెగ సంబరపడుతోంది ఐశ్వర్య.



అస్సలు చేసుకోవద్దని చెప్పాడు మా నాన్న. అయినా మా కాలేజీలో రోజుల్లో అమ్మాయిలు ఎలా తయారయ్యారో చూసి కూడా మళ్లీ నిన్ను చేసుకోవడం నా తెలివితక్కువతనం కాకపోతే ఇంకేంటి? భార్యా రూపవతి శత్రుః అన్నారు. అన్నీ తెల్సి నిన్ను చేసుకోవడం ఖర్మ కాకపోతే ఇంకోటా?'' వాపోయాడు చంద్రశేఖర్.

"మిస్టర్! నువ్వు నా కేరెక్టర్‌ని ఖూనీ చేస్తూ ఉంటే నేనూరుకోను.నన్ను కాదంటే డైవర్సు ఇవ్వడానికి సిద్ధంగా ఉన్నాను. ఇంకో పొల్లు మాటంటే నేను ఒప్పుకోను జాగ్రత్త'' హెచ్చరించింది.

"ఎంతకు బరితెగించావే? సనాతన సాంప్రదాయాల కుటుంబంలో పుట్టి సీతమ్మవారు పుట్టిన దేశంలో పుట్టి విడాకులు ఇస్తానంటావా? యూ బ్లడీ బిచ్?'' అంటూ ఆమెను నాలుగు కొట్టాడు చంద్రశేఖర్.

సునంద ముందు నిర్ఘాంతపోయింది. ఆ తరువాత తిరగబడి నాలుగు తన్నింది.

"ఒసే! మొగుడ్ని కొడతావుటే. నీ అంతు చూస్తాను'' అంటూ రెచ్చిపోయి ఆమె జుత్తు పట్టుకుని పిడిగుద్దులు గుద్దాడు దబాదబా.

ఒక్కసారిగా ఆమెలోని బేలతనం బయటకొచ్చి "చంపేస్తున్నాడు రక్షించండి'' అంటూ తలుపు తీసుకుని బయటకొచ్చింది.

చుట్టుప్రక్కలవాళ్లు గుంపుగూడారు. పెద్దమనుషులొచ్చి ఇద్దర్నీ ఓదార్చారు. ఆ తరువాత సునంద తన సూట్‌కేసు తీసుకుని గరల్స్ హాస్టల్‌లో చేరిపోయింది. ఇంట్లో తెలియజేసింది జరిగినదాని గురించి.

★★★

చంద్రశేఖర్ చాలాసార్లు కాళ్ల బేరానికొచ్చాడు. కానీ సునంద అంగీకరించలేదు. ఒకసారి ఆఫీసుకు వచ్చి బెదిరించాడు.

"సునందా! నువ్వు రాకపోతే నేను ఆత్మహత్య చేసుకుంటాను'' అంటూ చేతిలో సీసాను చూపించాడు.

"చావు. పీడా వదిలిపోతుంది'' అని చెప్పి తన పనిలో నిమగ్నమైపోయింది.

చంద్రశేఖర్ చాలాసేపు చూసి ఆ సీసాలోని మందును తాగేసాడు.

సునంద తన పని చేసుకుపోతుంటే ప్యూన్ వచ్చి చెప్పాడు చంద్రశేఖర్ పడిపోయాడని.

వెంటనే అతన్ని ఆసుపత్రికి తరలించారు. ఎమర్జెన్సీ ట్రీట్‌మెంట్ ఇచ్చారు.

సునంద స్నేహితురాళ్లు, పెద్దలు ఆమెకు క్లాసు పీకారు.

"సంసారమన్న తరువాత గొడవలొస్తూ ఉంటాయి. తెగేదాకా దారం లాగకూడదు'' అని హెచ్చరించారు.

తల్లిదండ్రుల నుంచి కూడా ఒకటే గోల. తమ పరువు పోతున్నదని నస. సునంద చివరికి చంద్రశేఖర్ ఇల్లు చేరింది.

"సునందా! ఐ లవ్ యూ. నన్ను వదిలి వెళ్లకు ఎక్కడికీ'' బేలగా చెప్పాడు చంద్రశేఖర్ ఒక రాత్రి.

"పోను. నాకోసం కాదు, నా కడుపులో పెరిగే బిడ్డ కోసం'' చెప్పింది.

"బిడ్డా! నీకు కడుపొచ్చిందా? ఎన్నోనెల?'' అడిగాడు.

"ఆరు వచ్చింది'' చెప్పింది.

"మైగాడ్... మనం విడిపోయి ఐదునెలలు దాటిందికదా. ఇంతకీ ఆ బిడ్డ నా బిడ్డేనా?'' తల బాదుకుంటూ అడిగాడు.

"ఛీ...ఛీ... నీ బుద్ధి మారలేదు. ఇటువంటి అనుమానపు మనిషితో నేను కాపురం చేయలేను'' కోపంగా అంది సునంద.

"సునందా! ప్లీజ్. నా మాట విని అబార్షన్ చేయించుకో'' బ్రతిమాలుతూ అడిగాడు చంద్రశేఖర్.

"ఎందుకు?'' కోపంగా అడిగింది.

"నాకెందుకో మనం కల్సుకోగానే పిల్లలు పుట్టడం ఇష్టంలేదు. నలుగురు నాలుగు రకాలుగా అనుకుంటారు'' చెప్పాడు.


"నిజం మనకు తెల్సు. వాళ్లతో మనకు పనేంటి?''

"నిజమేకానీ, ఈ ఒక్కసారి అబార్షన్ చేయించుకో. కొన్నాళ్లు లైఫ్ ఎంజాయ్ చేద్దాం. అప్పుడే మనకు పిల్లలేంటి?'' అన్నాడు.

"ఊహూ... నిజం చెప్పండి. మీకింకా అనుమానమే'' అడిగింది.


"అని కాదు. అయినా ఎందుకు మనకి?''

"సారీ... నాకు కావాలి. నాకూ ఓ తోడు కావాలి. నా జీవితానికి ఓ సార్థకత ఉండాలి. నేను సాధించలేనిది నా పిల్లాడితో సాధిస్తాను'' సునంద చెప్పింది.



## కమల్ చాయ్

చెన్నయ్ ఎల్డామ్స్ రోడ్‌లోని ఓ టీ బంక్‌లో 'కమల్ టీ' అనేది తెగ అమ్ముడవుతుందిట. గత 33 ఏళ్లుగా ఇక్కడ టీ అమ్ముతున్న దామోదరన్ అనే టీవాలా కమల్‌హాసన్‌కి వీరాభిమాని. కొన్నేళ్ల క్రితం ఇదే రోడ్‌లో నివాసం వున్న కమల్ తన దగ్గర రెగ్యులర్‌గా టీ తాగేవాడనీ, ఆ తర్వాత ఇల్లు మారిపోయినా కూడా ఈ పాత ఇంటిని తన ఆఫీసుగా చేసుకుని ఇక్కడికి వచ్చినప్పుడల్లా తన దగ్గర నుంచి టీ తెప్పించుకుని ఆయన తాగుతాడని గర్వంగా చెబుతాడు దామోదరన్. 17 ఏళ్లుగా జోరుగా అమ్ముడవుతున్న కమల్ టీ ఖరీదెంతో తెలుసా? తొమ్మిది రూపాయలు.



"యూ రాస్కెల్. చెబితే నీకు అర్థంకాదా? నాకిష్టంలేదు" చెప్పాడు.

"నా ఇష్టం నాది. కడుపు మోసేది నేనే, కనేది నేనే. మీ పెత్తనం ఏంటి ఇందులో?" తీవ్రంగా అడిగింది.

"అరే... ఆ బిడ్డకు నేను తండ్రిగా పరిచయం చేయబడతానుగా. అందు కని అది నాకిష్టంలేదు" కోపంగా చెప్పాడు.

"నీకు నా క్యారెక్టర్‌మీద అనుమానం ఇంకా తీరలేదు. కానీ నేనొకటి అడుగుతాను. చెప్పండి. ఈ ఐదునెలల్లో మీరెన్ని తప్పుడు పనులు చేసి ఉండరు? గ్యారంటీ ఏంటి?"

"నేను నిప్పును. పరాయి ఆడదాన్ని చూడను. కాలేజీ రోజుల్లో నా క్యారెక్టర్ గురించి ఎంక్వయిరీ చేసుకో" చెప్పాడు.

"అంటే నాది బాగోలేదనా?" కోపంగా అడిగింది.

"నేను చెప్పను. నీ జోసెఫ్, రఫీల ఉత్తరాలు చెబుతున్నాయి" అన్నాడు.

"అవి నీకు ఎలా దొరికాయి? ఏవో సరదాకు రాసి ఉంటారు. కాలేజీ రోజులకు గుర్తుకు నేను కాల్చకుండా నా బీరువాలో దాచుకున్నాను."

"వాళ్ల ఉత్తరాలు అంత భద్రంగా బీరువాలో దాచావంటే వాళ్లని ఎంత భద్రంగా నీ గుండెల్లో దాచుకున్నావో?" చెప్పాడు తీవ్రస్థాయిలో.

"సారీ... నీమీదొట్టు. నాకటువంటి ఉద్దేశ్యాలులేవు."

"ఈ ఒట్లు గిట్లు గట్టుమీద పెట్టు. ముందు అబార్షన్ సంగతి ఆలోచించు" గట్టిగా చెప్పాడు.

"నో... అంతకంటే నేను నీ జీవితంలో నుండి తప్పుకుంటాను" అంటూ తన నిర్ణయం ప్రకటించింది.

చిలికి చిలికి గాలివాన అయింది. సునంద తిరిగి హాస్టల్‌కు చేరుకుంది.

★★★

ఈసారి ఎవరి రాయబారాలు వినలేదు. డైవర్సు నోటీసు ఇచ్చింది. డైవర్సు సూట్ ఫైల్ చేసింది. ఈలోగా ఆడపిల్లకు జన్మనిచ్చింది. తన డ్యూటీలకు, బిడ్డ పెంపకానికి సమయం సరిపోదు కాబట్టి పాపను తల్లిదండ్రుల దగ్గర వదిలి పెట్టి వచ్చింది. ప్రేమనంతా మనసులో దాచుకుంది. పనిలో నిమగ్నమైంది సునంద.

★★★

సెల్ మోగింది. ఆలోచనల్లోంచి బయటపడింది సునంద.

"అమ్మా సునందా! పాప గుక్కపట్టి ఏడుస్తున్నది. నీపైన దిగులు పెట్టుకుంది. రేపు బయలుదేరిరా" తల్లి అరుంధతమ్మ చెబుతున్నది.

"ఒసే! చంటిది ఏడుస్తున్నది. సెలవు పెట్టిరా. లేకపోతే ఆ పాపను నీ దగ్గర ఉంచుకో. దాని బాధ మేం చూడలేకుండా ఉన్నాం" తండ్రి హెచ్చరిక. సెల్‌లో 'అమ్మా' పాప ఏడుపు వినిపిస్తున్నది.

సునంద గుండెలు బరువెక్కాయి. కన్న మమకారం. పసికూన. వందల మైళ్ల దూరం. ఈ ఆధునిక జీవితంలో ఏం సుఖం మిగిలింది? యాంత్రిక జీవనం. రోజుకు ఎనిమిదిగంటలు పని. ఆరుగంటల ప్రయాణం. ఓ ఐదు గంటల నిద్ర. మళ్లీ ఇంటి పని. మనసులో అంతా ఆందోళన.

ఎంత సంపాదించినా ఎవరికోసం? ఏం తింటాం? బంగారం తినలేం కదా. ఏం కట్టుకుపోతాం? ఏంటీ ఈ బంధాలు? అనుబంధాలు?

"అమ్మా! మరే ఇక్కడికి వచ్చేయండి. నేను మంచి ఇల్లు తీసుకుంటాను. అందరం కలసి ఉందాం" చెప్పింది సునంద.

"ఎలా కుదురుతుందే? మీ నాన్నకు ఉద్యోగం ఉందిగా?"

"సెలవు పెట్టమనమ్మా. అంతగా అయితే వస్తూ పోతూ ఉంటారు. ఇక్కడయితే చెల్లాయిలకు, తమ్ముళ్లకు ఉద్యోగాలు దొరుకుతాయి. నేను తోడుగా ఉంటాను. నాకు మీరు తోడుగా ఉంటారు" చెప్పింది.

"తోడు కావాలంటే మీ ఆయన్ని తెచ్చుకోవచ్చుగదమ్మా" అంది తల్లి. ఇంకా ఏదో చెప్పింది. 'నో' చెప్పింది సునంద.

"పోనీ తల్లీ! ఇంకో పెళ్లి చేసుకోవచ్చుగా " తండ్రి చెప్పాడు.

"హూ... పాపతో నన్ను స్వీకరించే పుణ్యపురుషుడు నాకు దొరకాలిగా. దొరికినా సర్దుకుపోవాలిగా. మళ్లీ అతని బుద్ధి మారకుండా ఉండాలిగా. అయినా నువ్వు చెప్పావుగా నాన్నా... ప్రయత్నించు" సునంద చెప్పింది.

ఇంతకీ సుఖం దేనిలో వుంది? ఎంత దూరంలో వుంది? మంచి పార్టనర్ కోసం ఎదురుచూడడంలో ఉందా? రోజులు...నెలలు దొర్లుతున్నాయి.

సునంద ఇప్పటికీ అన్వేషణలోనే వుంది. ఆదర్శ భర్తకోసం ఎదురు చూస్తూనే వుంది.

★

## తాజా...తాజా...కొబ్బరి!

చర్మం పొడిబారినా, తల నుంచి పాదాలవరకు మర్దనా చేసుకోవాలనుకున్నా, కాళ్లనొప్పులు బాధిస్తున్నా... ఒక్కటేమిటి ఆరోగ్యం నుంచి అందం దాకా చిన్న చిన్న ఆరోగ్య సమస్యలను కప్పు కొబ్బరినూనె పరిష్కారమనేది అమ్మమ్మల కాలం నుంచి వస్తున్న చిట్కా. అందుకే కొబ్బరి నూనె ప్రత్యేకతే వేరు. అయితే నిత్యనూతనంగా కొబ్బరినూనె మనకు లభిస్తున్నా



మదర్ ఆఫ్ ఆల్ ఆయిల్స్ పేరొందింది మాత్రం వర్జిన్ కొబ్బరి నూనే. ఎందుకంటే ఎటువంటి రసాయనాలు చేర్చకుండా తాజా కొబ్బరికాయల నుంచి తయారుచేసిన నూనె కావడమే దీని ప్రత్యేకత. ఈ నూనెలో విటమిన్లు, ఖనిజాలు, యాంటీ ఆక్సిడెంట్లు కూడా సమృద్ధిగా ఉంటాయి. ప్రధానంగా లారిక్ యాసిడ్, విటమిన్ 'ఇ' పుష్కలంగా అందుతుంది. బాక్టీరియా, వైరస్, ఫంగల్ ఇన్‌ఫెక్షన్ల బారి నుంచి కాపాడుతుంది నూనె. ముఖ్యంగా పసిపిల్లలకు ఎంతో మేలు చేస్తుంది.

-కె.శంకరరావు